
ప్రజాశక్తి
శుక్రవారం 1 ఆగస్టు 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు




'స్మార్ట్ స్ట్రీట్ బజార్' ప్రాజెక్టు వేగవంతం

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్

వీధి వ్యాపారుల ఆర్థిక అభ్యున్నతి కోసం పైలెట్ ప్రాజెక్టు కింద చేపడుతున్న "స్మార్ట్ స్ట్రీట్ బజార్" ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ అధికారులను ఆదేశించారు. మైపాడు రోడ్డు జాఫర్ సాహెబ్ కెనాల్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కంటైనర్ ఫుడ్ కోర్టులను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఈ.ఈ రహంతు జానీ, డి.ఈ రఘురాం, సిబ్బంది పాల్గొన్నారు.



నెల్లూరులో జగన్ రోడ్‌షో..!

- పోలీసులు ఆంక్షలు లెక్క చేయలేదు ..
- పోలీసుల లాఠీఛార్జ్
- రోడ్డుపై ప్రసన్నకుమార్‌రెడ్డి బైటాయింపు
- మాజీ మంత్రి కాకాణితో ములాఖత్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరు పర్యటన ఉద్రిక్తతల నడుమ సాగింది. జగన్ ఎలాంటి రోడ్‌షోలు నిర్వహించొద్దని, జన సమీకరణ, ర్యాలీలు, సభలు ఏర్పాటు చేయొద్దని పోలీసులు నోటీసులిచ్చారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు ఎక్కడా లెక్కచేయలేదు. ఉదయం నుంచి ప్రశాంతంగా ఉన్నప్పటికీ జగన్ వచ్చే సమయానికి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లా వ్యాపితంగా పోలీసులు నిఘా పెట్టారు. ఎవరూ వెళ్లవద్దని రెండు వేల మందికి నోటీసులిచ్చారు. ఇంత మంది జనం నెల్లూరు ఎలా వచ్చారో తెలియడం లేదు. భారీ కేడ్లు ఏర్పాటు చేసినా చుట్టుపక్కల ఇళ్లలో దాక్కొని జగన్ వచ్చే సమయానికి రోడ్డు మీదకు వచ్చారు. రెండు నెలల తర్వాత కోర్టు ఆదేశాలతో గురువారం నెల్లూరులో పర్యటిం చారు. . కొత్తూరు, అయ్యప్పగుడి, ఆస్పత్రి రోడ్డు, వేదాయపాళెం, పొదలకూరు రోడ్డులో ముళ్ల కంచెలు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి ఎవరినీ అటు వైపు రానివ్వలేదు. పోలీసుల నోటీసులతో ఏం జరుగుతుందోననే ఉత్కంఠ అందరిలో కనిపించింది. గురువారం ఉదయం 10 గంటలకు కొత్తూరులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో జగన్‌మోహన్‌రెడ్డి దిగారు. అక్కడ అతి కొద్ది మందిని మాత్రమే పోలీసులు అనుమతించారు. అక్కడ నుంచి నెల్లూరు సెంటర్ జైల్లో 63 రోజుల నుంచి రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో 30 నిమిషాలు ములాఖత్ అయ్యారు. అక్కడ నుంచి బుజబుజ నెల్లూరు చేరుకోగానే జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలొచ్చిన వైసిపి నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా రోడ్డుమీదకొచ్చారు. పోలీసులు నివారించలేక వదిలేశారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన జగన్‌మోహన్‌రెడ్డి అయ్యప్పగుడి, నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి విగ్రహం, వేదాయపాళెం, నిప్పో సెంటర్, కరెంట్ ఆఫీసు సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి సెంటర్ మీదుగా సాగింది. జనం పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆ ప్రాంతం జనంతో కిక్కిరిసిపోయింది. జనం రావడంతో పోలీసులు చేతులెత్తేశారు. అక్కడ నుంచి సుజాతమ్మ కాలనీలోని ఇటీవల వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అనుచరుల దాడిలో ఇళ్లు ధ్వంసమైన మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటికి వెళ్లారు. కుటుంబ సభ్యులతో భేటి అయ్యారు. ఆ రోజు ఏం జరిగిందో ఆరా తీశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన సాగుతోందని, వైసిపి నేతలను అకారణంగా జైలుకు పంపుతున్నారని విమర్శించారు. తాము మూడేళ్ల తరువాత అధికారంలోకి వస్తామని, అప్పుడు ఇంత కంటే ఎక్కువ చూస్తారని హెచ్చరించారు. ఈ రోజు మీరు ఏం చేస్తే, రేపు అంతకంటే ఎక్కువ చేస్తామన్నారు. జగన్ వెంట మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి, మాజీమంత్రులు కారుమూరు నాగేశ్వరరావు, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, ఎంఎల్‌సిలు పి. చంద్రశేఖర్‌రెడ్డి, మేరిగ మురళి, నాయకులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఆనం విజయకుమార్‌రెడ్డి, ఆనం అరుణమ్మ తదితరులున్నారు.



నెల్లూరులో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రోడ్ షో దృశ్యం

పోలీసులు లాఠీఛార్జ్ ...
రోడ్డుపై ప్రసన్న బైటాయింపు..

జగన్ పర్యటనలో భాగంగా నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసులపై కొందరు అకతాయిలు కర్ర విసిరారు. ఇది అక్కడే ఉన్న పోలీసుకు తగిలి చేయి విరిగింది. దీంతో ఒక్కసారిగా పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. అక్కడున్న వారిని చెదరకొట్టారు. విషయం తెలుసుకున్న ప్రసన్నకుమార్‌రెడ్డి అక్కడకు వచ్చి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ ఎదుట ఆయన రోడ్డుపై బైటాయించారు. చాల సేపు అక్కడే కూర్చొండి పోయారు. జగన్ వచ్చే వరకు అయన ధర్నా నిర్వహించారు. అక్కడకు జగన్ రాగానే ఆయనకు విషయం చెప్పి అక్కడ నుంచి ఇంటికి వచ్చారు.

జైలు నుంచి గిరిజన మహిళలు విడుదల..!

- ఉద్యమకారులకు ఘన స్వాగతం
- అరెస్టులతో ఉద్యమం ఆపలేరు
- జెఏసి నాయకుల హెచ్చరిక

ప్రజాశక్తి- ఉలవపాడు:

కరేడులో ఉద్యమంలో పాల్గొంటున్న ముగ్గురు గిరిజన మహిళలను ఇటీవల కేసు పెట్టి ఒంగోలు జైలుకు పంపిన విషయం తెలిసింది. గురువారం బెయిల్‌పై విడుదలయ్యారు బెయిల్ పై విడుదలై స్వగ్రామం రామకృష్ణా పురంనకు విచ్చేసిన ఉద్యమకారులకు బ్రిడ్జి వద్ద కరేడు గ్రామస్తులు, జేఏసీ, వామపక్ష పార్టీల నేతలు వందలాది మందితో ఎదురేగి స్వాగతం పలికి పూల మాలలు వేసి, పూలు చల్లుతూ, బాణాసంచా పేల్చారు. కరేడులో ఉద్యమకారులపై ప్రభుత్వ నిర్బంధ కాండను ఆపాలని, బలవంతపు సేకరణ ఆపాలని, గో బ్యాక్ ఇండో సోల్, సేవ్ కరేడు అంటూ పెద్ద ఎత్తున నినదించారు. రామాలయంలో పూజలు నిర్వహించారు, అనంతరం రామకష్ణాపురంలో ఉద్యమకారుల తో అభినందన సభ జరిగింది. ఈ సభకు సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ అధ్యక్షత వహించారు. సభలో కరేడు భూ సేకరణ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు బత్తుల వెంకట రమణారెడ్డి, మిరియం శ్రీనువాసులు, వామపక్ష పార్టీల నేతలు కే నాంచార్లు, బూసి సురేష్ బాబు, జేఏసీ నాయకులు మాట్లాడుతూ కరేడులో ప్రభుత్వ చేస్తున్న భూ సేకరణ చాలా అన్యాయమైనది అన్నారు. ప్రజలందరూ సెంటు భూమి, ఉన్న ఇల్లు ఇచ్చేది లేదని ముక్తకంఠంతో చెప్తున్నా, ఇది పట్టనట్లు ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఉద్యమంపై అసత్య ప్రచారం చేసినా, ప్రజా ప్రతినిధులు కొంతమందిని ప్రలోభ పెట్టి భూములు ఇస్తామని చెప్తున్నా, ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టినా, ప్రభుత్వం 30 యాక్ట్ పెట్టి నిర్బంధం ప్రయోగించినా ఉద్యమాన్ని ఆపలేరని, ఇంకా ముందుకే పోతుందని హితవు పలికారు. ప్రభుత్వం దుందుడుకు చర్యలు మానుకోవాలని కోరారు. జైలుకెళ్లిన ముగ్గురు వీరవనితులని పేర్కొన్నారు. ఉద్యమానికి వామపక్షాలు, ప్రతిపక్ష పార్టీలు, కుల సంఘాలు, బీసీవైఎం పార్టీ అండగా ఉన్నారని, ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారానికి, ఏ మాత్రం వెనక తగ్గమని, ఎన్ని కేసులు పెట్టినా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని,ఇది ఉద్యమం ఆరంభం మాత్రమేనని, ఇది రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా మారకముందే ప్రభుత్వం బలవంతపు భూసేకరణ నుండి వెనక్కి పోవాలని కోరారు.

జైళ్లు మా ఉద్యమాన్ని ఆపలేవు..

జైలు నుంచి విడుదలైన మాణికల శిరీష, కత్తి లలితమ్మ, మాణికల సుజాత మాట్లాడుతూ . తాము అరెస్ట్ అయిన దగ్గర నుండి మాకు అండగా ఉండి బెయిల్ తీసుకొచ్చి విడుదలకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. బీసీవైఎం అధినేత రామచంద్ర యాదవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాపై ఎన్ని కేసులు పట్టినా ఉద్యమం నుండి వెనక్కి తగ్గమని తెలిపారు. మా తాతలు తండ్రుల నుండి మాది పోరాట వారసత్వం అని, సిపిఎం, వామ పక్షాలు అండతో రామకృష్ణాపురంలో ఎన్నో విజయాలు సాధించుకున్నామన్నారు. ఈ కేసులో పోలీసులను అర్ధరాత్రి సిపిఎం వాళ్లే ప్రశ్నించారని తెలిపారు. మా పొలాలను, ఇళ్లను ఇండో సోల్ కి ఇచ్చేది లేదని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు అండతో మేము పోరాటంలోఎంత దూరమైనా వెళ్తామని ప్రకటించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అజిత్ రెడ్డి, మాలకొండా రెడ్డి, జయరామి రెడ్డి, వెంకారెడ్డి, నక్కా రమేష్, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఆర్ మోహన్, కరేడు రామకష్ణాపురం సిపిఎం నాయకులు వీసం విజయ్, కత్తి సుజాత, మల్లవరపు అంకమ్మరావు, గ్రామ గిరిజన సంఘం నాయకులు చేవూరి రాంబాబు, దుర్గాప్రసాద్, సుభాషిని, సిఐటియు నాయకురాలు కత్తి శారద పాల్గొన్నారు.



జైలు నుంచి విడుదలైన మహిళలను సన్మానిస్తున్న నాయకులు


డెంగీ నివారణపై అవగాహన

నెల్లూరు : జాతీయ డెంగ్యూ మాసోత్సవం ప్రతి ఏడాది జూలైలో నిర్వహించి నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా మలేరియా అధికారిణి హుసేనమ్మ తెలిపారు. డెంగ్యూ మాసోత్సవం ముగింపులో భాగంగా గురువారం కొత్తూరు జెడ్పిహై స్కూల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్

జనరల్ కౌన్సెల్ సభ్యులుగా 'మారుబోయిన' ఎన్నిక

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : వర్కింగ్ కమిటీ జనరల్ కౌన్సిల్ సభ్యులుగా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, తోటపల్లిగూడూరు మండల సిఐటియు కార్యదర్శి మారుబోయిన రాజా (నరుకూరు) ఎన్నికయ్యారు. కేరళలోని త్రివేండ్రంలో ఈ నెల 29, 30, 31 తేదీల్లో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ 12వ జాతీయ మహాసభలు జరిగాయి. ఈ మహా సభలకు భారతదేశం లోని 28 రాష్ట్రాల నుండి రవాణా రంగ కార్మిక ప్రతిని ధులు 508 మంది హాజరయ్యారు. నెల్లూరు జిల్లా నుండి కె సురేష్, మారుబోయిన రాజా, డి. లావన్ కుమార్ లు హాజరయ్యారు. మహాసభల అనంతరం ఆల్ ఇండియా కమిటీని ఎన్నుకున్నారు. ఆల్ ఇండియా ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులుగా జిల్లాకు చెందిన కె సురేష్, జనరల్ కౌన్సిల్ సభ్యులుగా మారుబోయిన రాజాలను ఎన్నుకున్నారు.



భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ఆహ్లాద వాతావరణంలో ఆఖరి మజిలీ ఉండాలన్నదే టిడిపి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని టీడీపీ సీనియర్ నాయకులు, సొసైటీ మాజీ చైర్మన్ కోడూరు శ్రీనివాసులు రెడ్డి (వరిగొండ చినబాబి రెడ్డి) పేర్కొన్నారు. తోటపల్లి గూడూరు మండలం వరిగొండ శ్మశాన వాటికలో కర్మ క్రతువుల భవన నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. చిన బాబిరెడ్డి మాట్లాడుతూ ఆఖరి మజిలీని గౌరవంగా, ఆహ్లాద వాతావరణంలో జరుపుకునేలా రాష్ట్ర ప్రభుత్వం వైకుంఠధామాలను సుందరంగా తీర్చిదిద్దుతోందని తెలిపారు. ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో వరిగొండ శ్మశాన వాటికను అద్భుతంగా వైకుంఠధా మాలు పార్కు తరహాలో పచ్చదనంతో అభివద్ధి చేస్తానని చినబాబి రెడ్డి పేర్కొన్నారు.

జన్మభూమిపై మమకారం మరువలేనిది..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పొగాకు బోర్డు ఉద్యోగి చదలవాడ శ్యామ్ కందుకూరు మీద రచించిన పాటను గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కె అనూష చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతివారికి తాము జన్మించిన ఊరిపై మమకారం ఉంటుందన్నారు. మమకారంతో కందుకూరు లో ఉన్న ప్రత్యేకతను చాటుతూ, కందుకూరు గొప్పతనాన్ని వివరిస్తూ పాటను శ్యాం చాలా చక్కగా రచించాడని శ్యామును కమిషనర్ అనూష అభినందించారు. ఈ పాటను జగన్మోహన్ ఎడిట్ చేయగా, రాజు ఫోటోగ్రఫీ అందించారు. ఈ పాటలో పట్టణ ప్రముఖులు చక్కా వెంకట కేశవరావు, మహమ్మద్ యూసఫ్, నాని వైష్ణవ్, అజయ్ నటించారు. ఈ పాట గ్రేట్ కందుకూరు క్రియేషన్ బ్యానర్ పై యూట్యూబ్ లో అప్లోడ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోటిలింగం, జీవీ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్న పేద, మధ్యతరగతి ప్రజలకు ఆపదలో అండగా సిఎం సహాయ నిధి ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఉదయం 36 మంది లబ్ధిదారులకు రూ. 21 లక్షల చెక్కులను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు స్వయంగా అంద జేశారు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

'భవ్య శ్రీ ఐస్ క్రీమ్ వరల్డ్'ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్, దేవుడు అరుగుల వద్ద ఐస్ క్రీమ్ పార్లర్ నిర్వాహకులు కుంకు బాబు ఆహ్వానం మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన భవ్య శ్రీ ఐస్ క్రీమ్ పార్లర్ ను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు గురువారం ఉదయం ప్రారంభించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యమైన ఐస్ క్రీమ్ ను అందించి తద్వారా వ్యాపారం దినదినాభివద్ధి చెందాలని ఆకాంక్షించారు. పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, టిడిపి కందుకూరు పట్టణ మాజీ అద్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, టిడిపి నాయ కులు చిలకపాటి మధు, తల్లపనేని రవీంద్ర బాబు, చదలవాడ కొండయ్య ,ఆర్యవైశ్య నాయకులు పబ్బిశెట్టి వరదరాజ, చక్కా వెంకట కేశవరావు,కొత్తూరి సుధాకర్, కోట కిషోర్ బాబు, కంకణాల వెంకటేశ్వర్లు, ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, సీఎం శ్రీను, పబ్బిశెట్టి పవన్ కుమార్,గుర్రం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ఇంటికో ఉద్యోగం..ఎకరాకు రూ. 20 లక్షలు

ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గంలో కొత్త పరిశ్రమల రాకతో అభివృద్ధి వేగం పుంజుకోబోతుందని, ప్రజలందరికీ మేలు చేసే అలాంటి అభివద్ధిని అందరూ స్వాగతించాలి తప్ప అడ్డుపడవద్దని కందుకూరు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. కరేడు రైతులకు చిన్న ఇబ్బంది కూడా జరగకుండా చూసుకుంటానని స్పష్టం చేశారు. కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఇండోసోల్ పరిశ్రమ ఏర్పాటు అయితే 20 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి అని చెప్పారు. కంపెనీ కోసం మొదట్లో 8500 ఎకరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించినా, రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని కేవలం 4800 ఎకరాలు మాత్రమే తీసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అంగీకరించారని చెప్పారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ విలువపై ఎకరాకు రెండున్నర రెట్లు మాత్రమే అంటే ఎకరాకు 12.5 లక్షలు వాస్తవంగా లభిస్తుందని చెప్పారు. అయితే కరేడు రైతులకు మేలు చేయాలన్న ఉద్దేశంతో నష్ట పరిహారం 20 లక్షలకు పెంచినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అందుకు ఇండోసోల్ కంపెనీ కూడా ఒప్పుకుందని, నష్టపరిహారం పెంచడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, తమ భూములు ఇచ్చేందుకు ఒప్పుకుంటున్నారని ఇంటూరి చెప్పుకొచ్చారు. భూమి ఇచ్చిన ప్రతి రైతు ఇంటిలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేలా కలెక్టర్ అంగీకరించారని తెలిపారు. రాబోయే రోజుల్లో కరేడు ప్రాంతంలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెండుగా లభిస్తాయని అన్నారు.

జగన్ బెదిరింపులకు భయపడం..

బావిలో దూకాల్సింది ఆయనే -కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరు పర్యటన ప్లాప్ అయిందని , పోలీసుల భద్రత ఇస్తే ఇవ్వలేదంటారని, ఒక వేళ ఇస్తే దాడులు చేస్తారని ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం ఇరవై సంవత్సరాలు వెనక్కి వెళ్లిందన్నారు. దొంగే దొంగ అన్నట్లు జగన్ తీరు ఉందని విమర్శించారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వద్ద జగన్ తాత రాజారెడ్డి మైనింగ్ చేశారని, అలాంటి వ్యక్తిపై విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. మూడేళ్లలో వైసిపి అధికారంలోకి వస్తుందని కలలు కంటున్నారని, అది జరగదన్నారు. రఫ్పా రఫ్పా అంటూ రెచ్చగొడు తున్నారని, తాను 16 నెలలు బయట ఉన్నప్పుడు ఏం చేశారన్నారు. జగన్‌రెడ్డి బెదిరింపులకు ఇక్కడ ఎవరూ బయపడే పరిస్థితులు లేవన్నారు. ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడిన మాటలు మీ కుటుంబంలో ఎవరిగురించైనా మాట్లాడితే మీరు ఇలా సమర్థిస్తారా జగన్ రెడ్డి అన్నారు. 2014, 2019 ఎన్నికల్లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మీకు చేసిన సహాయం గుర్తులేదా జగన్ రెడ్డి అన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

జగన్‌కు జైలు యాత్ర తప్పదు

ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

ప్రసన్న లాంటి విలువలు లేని నాయకులను సమర్థిస్తున్న జగన్మోహన్ మోహన్ రెడ్డి తీరు చూస్తుంటే మరో 30 ఏళ్ల పాటు వైసిపి అధికారం లోనికి వచ్చే అవకాశమే లేదని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. నెల్లూరు నగరం మాగుంట లే ఔట్ లోని ఆమె నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పై నిప్పులు చెరిగారు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి నిజాయ తీగా వ్యాపారాలు చేసే ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని విమర్శిస్తావా అంటూ సూటిగా ప్రశ్నించారు. మహిళలను కించపరుస్తూ సంస్కార రహిత వాఖ్యలు చేసిన ప్రసన్నలాంటి వారిని పరామర్శించి సమాజానికి ఏం సందేశమి స్తున్నారని ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. తీర్థయాత్రలు చూసాం, జైత్రయాత్రలు, విజ యయాత్రలు చూసాం, దండ యాత్రలు, ఓదార్పు యాత్రలు లాంటివి కూడా చూసాం ఈ జైలు యాత్రాలేంటని ఆమె జగన్ పై ఛలోక్తులు విసిరారు.



కాకాణి పాపాలు చూపిస్తా..

ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అవినీతి అక్రమాలను రేపు నర్తకీ సెంటర్‌లో చూపిస్తానని ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పరదాలు కట్టలేదని జగన్‌రెడ్డి బాధపతున్నారని, కోట్లరూపాయలు దిగమించిన నాయకులను పరామర్శిస్తూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. రూ 3700 కోట్లు లిక్కర్ స్కామ్‌లో 30 వేల మంది ప్రాణాలు తీసుకున్న చరిత్ర జగన్‌ది అన్నారు. అధికారం అడ్డంపెట్టుకొని కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేయని అక్రమాలు,అవినీతికి లెక్కలేదన్నారు. ఒక వైపు దొంగ కాకాణిని, మరో వైపు మహిళపై నోరు పారేసుకున్న నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని పరామర్శించారన్నారు. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు కాకాణి అవినీతి లీలలను ప్రజలకు చూపిస్తామన్నారు.



ఎస్‌పికి షెడ్యూల్ కమిషన్ నోటీసులు

గిరిజన మహిళల అరెస్ట్‌పై నివేదిక ఇవ్వాలని ఆదేశం

ప్రజాశక్తి-కందుకూరు : కరేడు గిరిజన మహిళలను అర్ధరాత్రి చేసిన కేసులో నెల్లూరు ఎస్‌పికి షెడ్యూల్ తెగల కమిషన్ కార్యాలయం నోటీసులు జారీ చేసింది. ఈనెల 29న ఈ నోటీసులు జారీ అయ్యాయి. నోటీసులు అందుకున్న మూడు రోజుల్లోగా గిరిజన మహిళల అరెస్టుపై వాస్తవ నివేదిక ఇవ్వాలని షెడ్యూల్డ్ కమిషన్ పోలీసులను ఆదేశించింది. ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని రామకృష్ణాపురానికి చెందిన ముగ్గురు మహిళలను ఈనెల 25న అర్ధరాత్రి పోలీసులు ఆగస్టు చేసిన విషయం తెలిసిందే .నిబంధనలకు విరుద్ధంగా గిరిజన మహిళలను అర్ధరాత్రి అరెస్టు చేయడంపై రామకష్ణాపురంకు చెందిన సుజాత తదితరులు షెడ్యూల్డ్ తెగల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుకు స్పందించిన షెడ్యూల్ తెగల కమీషన్ నోటీసులు జారీచేసింది.

వాటర్ క్యాన్లు పంపిణీ

కందుకూరు : శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో కొంతమంది దాతల సహకారంతో మొగళ్ళూరు (గుడ్లూరు మండలం), వాకమళ్ల, (లింగసముద్రం మండలం) గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు, కందుకూరులోని అభ్యుదయ ప్రభుత్వ పాఠశాలలకు కూలింగ్ వాటర్ క్యాన్ లను అందజేశారు. మహాత్మా గాంధీ విగ్రహ కమిటీ నిర్వహకులు పబ్బిశెటి వరదరాజ మాట్లాడారు.

పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి సమక్షంలో వైసిపి జెడ్‌పిటిసి, ఎంపిటిసి, నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గురువారం నెల్లూరులో విపిఆర్ నివాసంలో ఆమె సమక్షంలో చేరారు.

సాగు భూమి పరిశీలన

ప్రజాశక్తి వరికుంటపాడు : మండలంలోని గొల్లపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 5లో గ్రామస్తులకు 2001లో అప్పటి ప్రభుత్వం అసైన్మెంట్ పట్టాలు ఇచ్చింది. ఆ భూమిని సాగు వారు సాగుచేసుకుంటున్నారు. ప్రస్తుతం ఆ భూములకు హద్దులు చూపాలని కొంతమంది కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకు అర్జీ అందజేశారు. ఈ నేపథ్యంలో ఆమె గురువారం ఆ పొలాలను పరిశీలించారు. ఎర్రంరెడ్డి పల్లి గ్రామానికి చెందినవారూ తమకు పట్టాలు ఇచ్చారని చెప్పారు. నిజమైన లబ్ధిదారులు ఐక్యంగా కలిసి వస్తే హద్దులు చూపించి బాధ్యత రెవెన్యూ శాఖ తీసుకుంటుందని ఆమె తెలిపారు.

సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణ పరిధిలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో గురువారం జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ తొలి ఏడాదిలో జరిగిన సంక్షేమం మరియు అభివద్ధిని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు వార్డు అధ్యక్షుడు ఘట్టమనేని సుబ్బారావు, మల్లికార్జున, జిల్లెలమూడి మాధవరావు, రావూరి రామకోటయ్య, జిల్లెలమూడి మాల్యాద్రి, గుత్తా రాములు జిల్లెలమూడి శ్రీనివాసరావు రావూరి మురళి , ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

గుండెపోటుతో 'టిఆర్ఆర్' లెక్చరర్ మృతి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలుగా పనిచేస్తున్న ఎస్.కె. షహనాజ్ బేగం గుండెపోటుతో గురువారం హైదరాబాదు ఆకస్మికంగా మృతిచెందారు.. అమె టిఆర్ఆర్ డిగ్రీ కళాశాలలోనే విద్యను అభ్యసించి ఇదే కళాశాలలో 2021 నుంచి అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు. ఆమె స్వగ్రామం కందుకూరు. కళాశాల అభివద్ధి కోసం, విద్యార్థుల ఉన్నతి కోసం ఆమె ఎంతగానో పాటుపడ్డారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్ తెలిపారు. మహిళా సాధికారత విభాగానికి కన్వీనర్ గా విద్యార్థులకు అనేక సజనాత్మకమైన మోడల్స్ తయారు చేయడంలో, మగ్గం వర్క్, కుట్టు మిషను , చేతి అల్లికలు తదితర అంశాల్లో విశేషమైన నైపుణ్య శిక్షణ అందించారు. తెలుగు అధ్యాపకురాలుగా దాదాపు 50 పైగా పరిశోధనాత్మక వ్యాసాలు కూడా ఆమె ప్రచురించడం జరిగింది. ఇట్లాంటి నైపుణ్యం కలిగిన అధ్యాపకురాలు తమ మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది , విద్యార్థిని విద్యార్థులు ఎంతో విషాదంతో తెలిపారు. ఆమె మరణంపై కళాశాలలో సంతాప సభ ఏర్పాటు చేసి మౌనం పాటించారు.



సహనాజ్ బేగం (ఫైల్)

కూలర్ అందజేత

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరులోని మిట్టపాలెం లో ఉన్న ప్రభుత్వ పాఠశాలకి దాత గొల్ల నాగేశ్వరరావు రూ. 30 వేల విలువైన కూలర్‌ను ఎంఇఒ గోవర్ధన సమక్షంలో గురువారం హెచ్ఎం తిరుపతి రెడ్డికి అందజేశారు దాతని పాఠశాల ఉపాధ్యాయులు ఎంఈఓ అభినందించారు

పి4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ : పి 4 కార్యక్రమంలో బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు విశ్రాంత ఉద్యోగులు ఎస్.కె ఖాసిం, ఏ.వి సుబ్బారావు నిరుపేద కుటుం బాలను దత్తత తీసుకున్నారని నగర కమిషనర్ నందన్ తెలిపారు.స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనలో భాగంగా పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో రూపొందించిన పి 4 కార్యక్రమంలో ఆర్థిక స్తోమత ఉన్న కుటుంబాలు భాగస్వాములై ఆపన్నులకు సహాయ సహకారాలు అందించాలనినెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆకాంక్షించారు.

మందకృష్ణకు సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మండలం, ఓగూరులో ఎంఆర్‌పిఎస్ అధినేత మంద కృష్ణ మాదిగని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావు, ఒంగోలు డెయిరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావులు ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, రెబ్బవరపు మాల్యాద్రి, గోచిపాతల మోషే, బద్దిపూడి శిఖామణి, జెల్లీ ప్రతాప్, వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, రావినూతల రమేష్ ఉన్నారు.



మంద కృష్ణను సన్మానిస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి

కరపత్రాలు పంపిణీ

నెల్లూరు : 31 డివిజన్ పరిధిలోని చవటమిట్ట గిరిజన కాలనీ ప్రాంతంలో డివైఎఫ్ఐ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి డ్రగ్స్ అంతం డివైఎఫ్ఐ పంతం కరపత్రాలను పంపిణీ చేశారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రూరల్ కమిటీ సభ్యుడు పెంచలయ్య మాట్లాడారు. డ్రగ్స్ కి వ్యతిరేకంగా డివైఎఫ్ఐ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు రెండో తేదీ అయ్యప్ప గుడి సెంటర్ నుంచి వేదాయపాలెం వరకు యువతీ యువకులతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



మెడికల్ ఆఫీసర్ మృతి

నెల్లూరు : వైద్య ఆరోగ్యశాఖలో వైద్యురాలిగా, జిల్లా మలేరియా అధికారిణిగా గతంలో పనిచేసి ప్రస్తుతం చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న డాక్టరు ఎ.ప్రసూన అనారోగ్యకారణంగా మృతి చెందారు. తోటి వైద్యురాలు మృతి చెందిన సమాచారం తెలుసుకున్న పలువురు వైద్యులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మృతురాలి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. డాక్టర్ ప్రసూన మెడికల్ ఆఫీసర్ గా పని చేస్తూ చిన్న వయసులోనే మృతి చెందడం బాధాకరమని ఎపి హంస జిల్లా అధ్యక్షు చేజర్ల సుధాకర్ రావు ప్రగాఢ సానుభూతిని తెలిపారు


మాట్లాడుతున్న ఐద్వా నాయకులు

ఐద్వా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఉదయగిరి:నూతనంగా ఐద్వా ఏరిగ్రీన అధ్యక్ష కార్యదర్శులుగా 13 మంది నూతన కమిటీ సభ్యులతో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కృష్ణారెడ్డిపల్లి లో మూడవ ఐద్వా మహాసభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఐద్వా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ, జిల్లా అధ్యక్షులు శివమ్మ, ఎంపీటీసీ కాకు విజయ, ఎం. కామాక్షమ్మ పాల్గొ న్నారు. అనంతరం నూతన మహిళ ఐద్వా అధ్యక్షులుగా ఎం. కామాక్షమ్మను కార్యదర్శిగా కాకు విజయమ్మను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఆర్. సుజాత, సహాయ కార్యదర్శిగా షేక్ నాయిమును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో గ్రామాలలో బెల్ట్ షాపులు విపరీతంగా దర్శనమిస్తుండడంతో కుటుంబంలో విభేదాలతో మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నా ప్రభుత్వం అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని మండిపడ్డారు. సూపర్ సిక్స్ పథకాల అమలు నోచుకో లేదని వీటిపై భవిష్యత్తులో మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ విద్య.

ప్రజాశక్తి- ఉదయగిరి :ప్రయివేటు పాఠశాల విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యను అందించడం లక్ష్యంగా స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నామని ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పుల్లాయపల్లి లో విద్యార్థులకు ఆగస్టు ఒకటో తేదీ నుండి సాయంత్రం 3:30 నుండి 4:30 వరకు స్టడీ అవర్స్ నిర్వహిస్తామని ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి సుబ్బారెడ్డి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ రోజు చెప్పిన పాఠాలు ఆరోజు విద్యార్థులు చదువుకుని ఉపాధ్యాయుల ద్వారా అప్పటికప్పుడే సందేహాలు నివృత్తి చేసుకొనేలా ప్రతిరోజూ క్రమం తప్పకుండా సాయంత్రం పాఠశాల సమయానికి అదనపు సమయం స్టడీ అవర్స్ నిర్వహిస్తామని తెలిపారు.

సిహెచ్‌సిలో డ్యూటీల రగడ

ప్రజాశక్తి-కోవూరు:కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సింధు అనే నర్సు కారణంగా తాము అనేక ఇబ్బందులు పడుతున్నామంటూ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న హెడ్ నర్సులు, ఇతర సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వారు మాట్లాడుతూ ఈ సీహెచ్సీలో నర్సుగా పనిచేస్తున్న సింధు అనే మహిళ తనకు రాత్రి వేళల్లో డ్యూటీలు వేస్తే ఒప్పుకునేది లేదని తమపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారన్నారు. ఒకవేళ తనకు నైట్ డ్యూటీ వేస్తే నిద్రమాత్రలు మింగి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తుందన్నారు. వారిచ్చిన ఆదేశాల ప్రకారమే తాము నడుచుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం హెడ్ నర్సు ప్రసూన లత, హైమావతి, తదితరులున్నారు.

ఆంగ్ల బోధనకు ఉపాధ్యాయిని ఎంపిక

ప్రజాశక్తి-కోవూరు:దక్షిణ భారత స్థాయిలో బెంగుళూరు నగరంలో ఆగస్టు 1వ తేది నుంచి నెల రోజుల పాటు జరగనున్న రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ శిక్షణ కార్యక్రమానికి కోవూరు మండలం పాటూరు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయిని జాలాది కేశవర్ధిని ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం పాఠశాలలో ఉపాధ్యాయిని అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సయ్యద్ జుల్ఫికర్ ఆలీ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో ఇటీవల నూతన పాఠ్య పుస్తకాలకు అనుగుణంగా సృజనాత్మక బోధన పద్ధతులు, బోధనాభ్యాసన పరికరాలు తయా మొదలగు అంశాలకు సంబంధించి శిక్షణ అందిస్తారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన ఆంగ్ల ఉపాధ్యాయ బందంలో నెల్లూరు జిల్లా నుంచి ఎంపికైన ఏకైక ఉపాధ్యాయురాలు తమ పాఠశాల ఉపాధ్యాయురాలు కేశవర్ధిని కావడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రమోహన్, ఉమా మహేశ్వరి, విజయకుమారి, అరుణ, శేఖ పల్లీబాషా, కృష్ణమోహన్, శ్రీనమ్మ, సీఆర్ఎంటీ శ్రీనివాసులు ఉన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి


ప్రజాశక్తి-మర్రిపాడు:ఆత్మకూరులోని ఆంధ్ర ఇంజినీరింగ్ కాలేజీలో ఆగస్టు 1,2వ తేదీలలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను మండలంలోని యువత సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ మండల అధ్యక్షులు దేవరాల గంగాధర్ యాదవ్ కోరారు. 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారు టెన్త్ డిగ్రీ , పాలిటెక్నిక్ , బీటెక్, ఇతర కోర్సులు పూర్తి చేసిన వారు అందరూ తగిన ధ్రువపత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలి. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించి 70 నుంచి 80 వరకు వివిధ కంపెనీల బాధ్యులను పిలిపించి 3500 నుండి 4 వేల వరకు వివిధ స్థాయి ఉద్యోగాలలో నియోజకవర్గంలోని యువతకు ఉపాధి కల్పించాలని సంకల్పించి ఈ మెగా జాబ్ మేళా నిర్వహణకు విస్తత ప్రోత్సాహం అందజేస్తున్నారు.

ముఖద్వారం ప్రారంభం

ప్రజాశక్తి-కలిగిరి :మండలంలోని పోలంపాడు గ్రామంలో పోలేరమ్మ ముఖద్వారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గురువారం ఏర్పాటు చేశారు. స్థానిక గ్రామస్తులు బొల్లినేని రామానాయుడు సుబ్బమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు నిర్మించిన పోలేరమ్మ ముఖద్వారాన్ని ప్రారంభించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సీతాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదని తెలుసుకున్నారు. ప్రజా సంక్షేమానికి పుట్టినిల్లు తెదేపాన్ని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివద్ధి చెందుతుందని కాకర్ల తెలిపారు.రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి బొల్లినేని రామారావు, చే రెడ్డి సుబ్బారెడ్డి, సిహెచ్ తాతయ్య, గన్నమనేని శ్రీనివాసులు నాయుడు, సిహెచ్ ప్రసాద్, కల్లూరు చంద్రమౌళి, కిలారి కొండప నాయుడు పాల్గొన్నారు

ఉన్నత న్యాయ స్థానంలో తగిన ప్రాతినిత్యం కల్పించాలి

ప్రజాశక్తి-కావలి.:రాజ్యసభ సభ్యులు డా. బీద మస్తాన్ రావు యాదవ్ 2025 గురువారం ఉన్నత న్యాయ వ్యవస్థ లో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు ప్రాతినిత్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై రాజ్యసభలో ప్రశ్నించారు. కేంద్రన్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ సమాధానం ఇస్తూ "ఆల్ఇండియా జుడిషియల్ సర్వీస్" స్థాపనపై రాష్ట్రాలు, హైకోర్టుల మధ్య విభేదాలున్న కారణంగా ఇప్పటి వరకు నిర్ణయం తీసుకోలేదని తెలిపారు.2018 నుంచి 2025 జూలై వరకు నియమితులైన 743 హైకోర్టు న్యాయమూర్తుల్లో కేవలం 93 మంది ఓబీసీలు (12.5శాతం), 23 మంది ఎస్సీలు (3శాతం), 17 మంది ఎస్టీలు (2.2శాతం)మాత్రమేఉన్నారని వెల్లడించారు. దీనితో పాటు 105 (14శాతం)మంది మహిళాన్యాయమూర్తు లు ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం న్యాయమూర్తుల ఎంపికపై పూర్తి నియంత్రణ కొలీజియం వద్ద ఉన్నందున, సామాజిక న్యాయం కోసం నియామకాల్లో పారదర్శకత, ప్రాతినిత్యం తప్పనిసరని అభిప్రాయపడ్డారు.



బడ్జెట్‌పై పలు అనుమానాలు:సిపిఎం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలో బుధవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆమోదం చెందిన బడ్జెట్ పై పలు అనుమానాలు అభ్యంతరాలు వ్యక్తపరిచినట్లు సిపిఎం నేతలు తెలిపారు. గురువారం సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ నేతలైన పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు సిఐటియు జిల్లా నేత శివప్రసాద్, ఆత్మకూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సందాని, ఐద్వా మహిళ సంఘం నేత గుల్జార్ బేగంలు విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా నెలల తర్వాత మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం పెట్టడం స్వాగతిస్తున్నామని కానీ ఈ సమావేశం వారి లెక్కలు ఆమోదించుకోవడం కోసమే పెట్టినట్టుగా ఉందన్నారు. ప్రజాప్రయోజనాల కోసం పెట్టలేదని వారి పేర్కొన్నారు. కౌన్సిల్


మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

సమావేశంలో పట్టణంలో చేపట్టదలచిన పనుల వివరాలు తెలిపిన వాటిలో ముఖ్యంగా మాదిరిపై వీరు అభ్యంతరం అనుమానం వ్యక్తపరిచారు.. 14 వ ఆర్థిక సంఘం నిధులతో చేసిన పనులకు15 వ ఆర్థిక సంఘం నిధులు కేటాయించడం ఏమిటి?14 ఆర్థిక సంఘం నిధులు ఏమైనట్లు అని ప్రశ్నించారు. నిధుల దుర్వినియోగంపై అనుమానం కలుగుతుందని తెలిపారు.. నెల్లూరు పాలెం నుండి పట్టణ పరిధిలో పాత ఎల్‌సిని కార్యాలయం వరకు నూతనంగా మొక్కల పెంపకం కోసం 45 లక్షల ల ం కేటాయించాలని చెప్పడం చాలా ఆశ్చర్యంగా ఉందన్నారు. అక్కడ నుంచి ఇక్కడ వరకు తాము ప్రత్యేకంగా మొక్కలను పరిశీలించామన్నారు. అక్కడ ఉన్న మొక్కలకు కేటాయించిన నిధులకు భారీ వ్యత్యాసం ఉందన్నారు. ఒక్కొక్క మొక్క సుమారు 15000 వరకు పడుతుందని వారు ఈ సందర్భంగా తెలిపారు.. పూర్తిగా కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు వారికి చేతికి ఇచ్చిన పత్రాలను పరిశీలించకుండానే ఆమోదం తెలిపినట్టుగా ఉందని ఇది ప్రజల సొమ్ము దుర్వినియోగం చేయడమేనని వారు తెలిపారు.. ఇప్పటికైనా కౌన్సిలర్లు ఆమోదం తెలిపిన పనుల పరిస్థితిని తెలుసుకోవాలని దానిపై తగిన సమాధానం తెలపాలని వారు డిమాండ్ చేశారు.. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తయిన మంత్రి ఆనం రామన-ారాయణ రెడ్డి ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా చేపట్టలేదని గత మంత్రిగా ఉన్న సమయంలో ఇచ్చిన హామీలను కూడా ఇప్పటివరకు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.. ఆనం రామనారాయణ రెడ్డి ఆత్మకూరు పరిధిలోని రోడ్ల నిర్మాణానికి పట్టణ ట్రాఫిక్ సమస్యకు రోడ్డు వెడల్పు చేసే విషయమై బైపాస్ రోడ్డులో రోడ్డు విస్తరణ చేపట్టి సుందరీకరణ పనులు చేపడతామని అలాగే పట్టణ శివారు పరిధిలో అమత్ అనే పథకం ద్వారా ప్రత్యేక తాగునీటి సదుపాయం అందిస్తామని చెప్పి ఇప్పటివరకు వాటి గురించి పట్టించుకోవడం మరిచి పోయినట్లు వారు తెలిపారు ఇకనైనా మంత్రి వారు ఇచ్చిన హామీలను త్వరగా పూర్తిచేస్తే ఆత్మకూరు ప్రజలకు హామీలు నెరవేర్చిన వారవుతారని తెలిపారు..


సన్మానిస్తున్న దృశ్యం

రవీంద్రారెడ్డికి సన్మానం

ప్రజాశక్తి-సంగం
ఉద్యోగ విరమణ చేసిన లైబ్రేరియన్ రవీంద్రా రెడ్డి దంపతులను ఆశాఖ అధికారులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. లైబ్రరీకి మరమ్మతు దాతల సహాయంతో నిర్వహించారని పేర్కొన్నారు. ఓ మహిళ ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ లైబ్రరీ సంఘంలో ఉన్నందువలన సంఘానికి ట్రాన్స్ఫర్ పెట్టించుకున్నానని పేర్కొన్నారు. రిటైర్డ్ లైబ్రరీ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ లైబ్రరీ రవీందర్ రెడ్డి ఎనలేని సేవలో లైబ్రరీకి అందించారని పేర్కొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

ప్రజాశక్తి- బిట్రగుంట
బోగోలు పంచాయతీ గ్రామంలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మాజీ ఎంపీటీసీ చిలక పార్టీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని కలకు ముందు ఇచ్చిన పలు హామీలలో 95 శాతం పూర్తి చేశామన్నారు. ప్రభుత్వం ఏర్పడ గానే పింఛన్లను పెంచి అరియర్స్ తో పాటు కలిపి ఒకేసారి పింఛనుదారులకు చెల్లించామన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం మహిళ నాయకురాలు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కుల దినోత్సవం.

ప్రజాశక్తి-బిట్రగుంట
బోగోలు మండలం ఎస్ వి పాలెం పంచాయతీ గిరిజన కాలనీలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని బోగోలు మండల తహశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. భారత రాజ్యాంగం గిరిజనులకు కల్పిస్తున్న రాజ్యాంగ చట్టపరమైన హక్కుల గురించి అవగాహన కల్పించారు.

సహకార సంఘ కార్యకలాపాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు
కోవూరు మండలం ఇనుమడుగు సెంటర్లో పడుగుపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తో కలిసి పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం 25 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న పడుగుపాడు సొసైటి గౌడౌన్స్ ప్రహరీ గోడ నిర్మాణానికి వేమిరెడ్డి దంపతులు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పడుగుపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యలాపాలను స్ఫూర్తిగా తీసుకొని కోవూరు నియోజకవర్గంలోని వ్యవసాయ సహకార సొసైటీలు పని చేయాలని కోరారు. 2010 కి పూర్వం రైతులకు కేవలం 1 కోటి 50 లక్షల


ప్రారంభిస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

రూపాయల రుణాలు అందచేసే సామర్థ్యం వున్న పడుగుపాడు సొసైటి నేడు 30 కోట్ల రుణాలు యిచ్చే స్థాయికి అభివద్ధి చేయడంలో సోదరులు పెన్నాడెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి కృషిని ఆమె కొనియాడారు. కో ఆపరేటివ్ ఫర్టిలైజర్ షాపు నిర్వహణ ద్వారా నాణ్యమైన ఫెర్టిలైజర్స్ ప్రభుత్వ ధరలకు విక్రయిస్తూ 2024 - 25 సంవత్సరంలో 1 కోటి 12 లక్షల వ్యాపార లావాదేవీలు నిర్వహించి రైతులకు అండగా నిలుస్తున్న వ ండ ం గ ం పా డ ం సొసైటి.ఆధికారులను ఆమె కొనియాడారు. గత సీజన్లో ధాన్య సేకరణ సందర్భంగా ఎదురైన ప్రతిబంధకాలు అధిగమించి ముందస్తు ప్రణాళికతో పని చేయాలని ఆమె సూచించారు. కోవూరు మండలంలో 8 వేల 595 టన్నులకు పైగా ధాన్య సేకరణ చేసి రైతులకు అండగా నిలిచిన పడుగుపాడు సహకార సంఘ అధికారులను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అభినందించారు. వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పెట్రోలు బంక్ ఏర్పాటు చేయడం బహుశా జిల్లాలో ఇదే మొదటిదన్నారు. 25 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సొసైటి గోడౌన్ ప్రహరీ గోడ ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శంఖుస్థాపన జరుపుకోవడం చాల సంతోషాగా ఉందన్నారు. కార్యక్రమంలో కోవూరు మండల టిడిపి అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, టిడిపి నాయకులు తిరువూరు అశోక్ రెడ్డి,ఇంతా మల్లారెడ్డి, ఎంపిటిసి యద్దల పూడి నాగరాజుతో పాటు జిల్లా వ్యవసాయ సహకార సంఘ అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి :ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన షేక్ షరీఫ్ బాషా ని మండల విద్యాశాఖాధికారులు తోట శ్రీనివాసులు, టి. వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 36 సంవత్సరాలుగా ఆంగ్ల విషయ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా తన వృత్తినే దైవంగా భావించి విధి నిర్వహణలో ఎన్నో మన్ననలను పొంది ఎందరికో ఆదర్శమూర్తిగా నిలచినారని కొనియాడారు. తన 62వ సంవత్సరంలో కూడా ఎంతో యువతేజంతో హుషారుగా విధులు నిర్వహించిన షేక్ షరీఫ్ భాష ని మండల విద్యాశాఖ అధికారులు అభినందిస్తూ వారి శేష జీవితం అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో నిండు నూరేళ్ల సంతోషంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

సుపరిపాలనలో తొలి అడుగు అభినందన

ప్రజాశక్తి-కావలి.:రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని కావలి పట్టణంలోని 5 క్లస్టర్లు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని 100శాతం పూర్తి చేసిన సందర్భం గా గురువారం కావలి టిడిపి కార్యాలయంలోఆత్మీయసమ్మేళనం ఏర్పాటు చేశారు.ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కావలి పట్టణ నాయకులు, క్లస్టర్ సభ్యులు, యూనిట్, కో యూనిట్ సభ్యులు, బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు పాల్గొన్నారు.



ఫ్యాప్టో ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: వచ్చే నెల 2వ తేదీ జరిగే ఫ్యాప్టో ధర్నాను జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా కో చైర్మన్ భాస్కర్‌రెడ్డి కోరారు. ఉపాధ్యాయులకు బోధ నేతర పనుల నుండి విముక్తి కల్పించి పాఠాలు చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని, 12వ పిఆర్సి, మధ్యంతర భృతి, పెండింగ్ బకాయిలు సిపిఎస్ రద్దు తదితర డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 2న నెల్లూరు కలెక్టర్ వద్ద జరిగిన ధర్నాలో ఎక్కువమంది



ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. గురువారం ఆత్మకూరు ఎల్ ఆర్ పల్లి హై స్కూల్లో సంఘాల బాధ్యులతో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఫ్యాప్టో జిల్లా మాజీ చైర్మన్ సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ బదిలీలు జరిగి రెండు నెలలు అవుతున్న ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించకపోవడం దారుణమని ఏకీకృత సర్వీసులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు బి. శివ ప్రసాద్ మాట్లాడుతూ మెమో 57 అమలు చేయాలని, పెండింగ్ డిఏలు ప్రకటించాలని 11వ పిఆర్సి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాధ్యులు ఆర్. వెంకటేశ్వర్లు రెడ్డి, మురళీకృష్ణ, ఆర్ రామ సుబ్బారెడ్డి , శివరామిరెడ్డి , మురళి, తిరుపతిరెడ్డి, కాజారెడ్డి పాల్గొన్నారు.

21అజెండాలకు ఏకగ్రీవ ఆమోదం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం:బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ డి బాలకృష్ణ, చైర్ పర్సన్ మోర్ల సుప్రజా ఆధ్వర్యంలో గురువారం అత్యవసర సాధారణ సమావేశంలో 21 అజెండాలను ప్రవేశపెట్టగా వాటిని ఏకగ్రీవంగా కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడుతూ ప్రవేశపెట్టిన అజెండాలను కౌన్సిలర్లు ఏకగ్రీవ ఆమోదం తెలపడం సంతోషంగా ఉందన్నారు. నగర పంచాయతీ లోని పలు వార్డులలో సమస్యలు ఆమె దష్టికి రాగా అన్నింటిని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.ప్రధానంగా కొన్నిచోట్ల వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆమెకు తెలుపగా వెంటనే స్పందించి త్వరలోనే వీధిలైట్లు వేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా మారెందుకు సాధించాలి

ప్రజాశక్తి-కోవూరు:గ్రామాల్లోని ప్రజలు చెత్తా చెదారాలను తమ ఇష్టానుసారంగా ఎక్కడంటే అక్కడ పడవేయకుండా మీ ఇంటికి వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు అందజేయాలని డీఎల్పీఓ డాక్టర్ పి. రమణయ్య అన్నారు. కోవూరులోని చెర్లోపాలెం గ్రామంలో జరుగుతోన్న ఐవీఆర్ఎస్ చెత్త తరలింపు కార్యక్రమాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు ప్రజలు పూర్తిస్థాయిలో స హకరించాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి కరుణకుమారి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రేవంత్, తదితరులున్నారు.

కుట్టు శిక్షణ ఉపయోగకరం

ప్రజాశక్తి-కోవూరు:మహిళలు కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలోసద్వినియోగం చేసుకోవడం వలన అది వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంపీడీఓ శ్రీ హరిరెడ్డి అన్నారు. కోవూరు మండలం, లేగుంటపాడు గ్రామ సచివాలయంలో ఉన్న కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ సహకారంతో మహిళలకు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమం నిరాటంకంగా కొనసాగుతుందన్నారు. జిల్లాలోనే ప్రథమంగా ఈ శిక్షణా శిబిరాన్ని పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రారంభించారు.ఆగస్టు మొదటి వారంలో శిక్షణ కూడా పూర్తవుతందన్నారు. తద్వారా మహిళలు స్వయం ఉపాధిపై దష్టి పెట్టేందుకు అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళలకు పలు సూచనలు చేశారు.


సభ నిర్వహిస్తున్న దృశ్యం

కలిగిరిలో గ్రామసభ

ప్రజాశక్తి-కలిగిరి :మండలంలోని పెద్ద కొండూరు గ్రామ పంచాయతీలో ఇండస్ట్రియల్ పార్కు భూసేకరణ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో తహశీల్దార్ గిరీష్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మొక్క సుజాత ముతహర్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగినది ఈకార్యక్రమంలో కలిగిరి మండల టిడిపి కన్వీనర్ కన్వీనర్ బిజ్జం వెంకట కృష్ణారెడ్డి ,తెలుగు రాష్ట్ర రైతు కార్య నిర్వహణ కార్యదర్శ బొల్లినేని రామారావు మాజీ సర్పంచ్ మొక్కబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం

ప్రజాశక్తి-కావలి:కావలి పట్టణం పుల్లారెడ్డినగర్ కు చెందిన అల్లి బుజ్జమ్మ(82) గురువారం వారి స్వగృహంలో వృద్ధాప్యంతో మృతిచెందారు. కావలి రెడ్‌క్రాస్ మరణా నంతర సేవల విభాగం కన్వీనర్ కలికి శ్రీహరిరెడ్డి ప్రేరణతో ఆమె కుమారుడు అల్లి ప్రసాదరావు తన తల్లి నేత్రదానానికి అంగీ కరించారు. కావలి రెడ్ క్రాస్ నేత్రదాన విభాగం పర్యవేక్షకు రాలు ఇలింద్ర శ్రీవాణి, బుజ్జమ్మ నేత్రాలను నెల్లూరు మోడరన్ ఐ బ్యాంక్ కు దానం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఆమె కార్నియాలను మోడరన్ ఐ బ్యాంకు టెక్నీషియన్ నాగేశ్వర రావు సేకరించారు. కుటుంబ సభ్యులకు కలికి శ్రీహరిరెడ్డి నేత్రదాన ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

భోజనం ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి:నెల్లూరు పట్టణం నివాసులు కీర్తిశేషులు కె.రాములు 31వ వర్ధంతి సందర్భంగా గురువారం వారి కుమారులు ,కోడల్లు నెల్లూరులో నివాసం ఉంటున్న కె.శ్రీనివాస రావు-ఎన్ సి లలిత దంపతులు అన్నదానం చేశారు. బుడంగుంట గిరిజన కాలనీలో 30 కుటుంబా లకు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో దోమ తెరలు, భోజనం ప్యాకెట్లు అందజేశారు. కార్యక్ర మంలో సంస్థ సీనియర్ సభ్యులు ఎం వి ఎన్ ప్రసాద రావు , షేక్ ఖాధర్ బాషా ,సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-ఎఎస్‌పేట:మండలంలోని పెద్ద అబ్బీపురం గ్రామానికి సంబంధించిన మజారా గ్రామమైన చిన్న అబ్బీపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ సమేత కోదండ రామస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట ను ఉద్దేశించి చేసిన విశేష పూజ కార్యక్రమం దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు నియోజక వర్గ టిడిపి నాయకులు గిరినాయుడు, మండల కన్వీనర్ రమేష్ నాయుడు, ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కాటంరెడ్డి నరసింహారెడ్డి, మైనార్టీ నాయకులు కాలేషా పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి-సీతారామపురం:మండల సచివాలయ ఉద్యోగులు వచ్చామా అంటే కుదరదు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఎంపీడీఓ సాయి ప్రసాద్ సూచించారు గురువారం మండలంలోని సింగారెడ్డి పల్లె, మారం రెడ్డి పల్లె గ్రామాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రంగనాథ్ సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

విఆర్‌ఎల నూతన కమిటీ ఎన్నిక


ప్రజాశక్తి-మర్రిపాడు:మండల గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం నూతన కమిటీ ఎన్నిక స్థానిక సిపిఎం కార్యాలయంలో గురువారం జరిగింది. గౌరవాధ్యక్షులుగా గడి ఓబులేసు, నూతన మండల అధ్యక్షులుగా ఆత్మకూరు నానాజీ,ఉపాధ్యక్షులు సుబ్బారావు,కోశాధికారి కె శ్రీనివాసులు, సభ్యులుగా టి నాగరాజు, ఎస్ కె నాయబ్ రసూల్, పి సిద్దయ్య, అంజి, శ్రీను, వెంకటరత్నమ్మను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రహంతుల్లా,, సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య పాల్గొన్నారు.

కళ్యాణ మండపం ప్రారంభం

ప్రజాశక్తి-వింజమూరు: మండలం ఊటుకూరు గ్రామంలో, కీర్తిశేషులు కోవి సుబ్బారావు, సామ్రాజ్యం దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు 10 కోట్ల రూపాయలతో నిర్మించిన, కె ఎస్ ఎస్ ఆర్ కళ్యాణ మండపం ప్రారంభోత్సవంలో ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, మాదినేని నరేంద్ర, గోరంట్ల మాల్యాద్రి, అంచూరి శ్రీనివాసులు, మందాడి కొండయ్య, మాదినేని నాగార్జున పాల్గొన్నారు.

విద్యాశాఖ అధికారిగా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఉదయగిరి :నూతన మండల విద్యాశాఖ అధికారిగా టి. వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని సర్దుబాటులో భాగంగా జరిగిన బదిలీలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆత్మకూరు లో గణిత విషయ ఉపాధ్యాయునిగా పనిచేస్తున నన్ను ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారిగా జిల్లా ఆర్జెడి నియమించడం జరిగిందన్నారు.అందులో భాగంగా మండల విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎస్ టి హుసేని కలీం, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.



సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-అనంతసాగరం:ఆగస్టు 1 నుంచి ఫోన్ ద్వారా ఆన్ లైన్ వర్క్ లు ఆపుతున్నామని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సీనియర్ అసిస్టెంట్ తిరుపాల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్లకు 2+ సెల్ లు ఇచ్చి యాప్ ల ద్వారా ఆన్ లైన్ వర్క్ చూపిస్తుందని అవి నెట్ స్పీడ్ లేక ఆన్ లైన్ వర్క్ జరగడం లేదన్నారు. ఆన్ లైన్ వర్క్ పూర్తి కాకుండా ఉంటే మెమోలు వస్తున్నాయని దీని వలన మానసికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. బాలింతలు, పిల్లలకు,గర్భవతులకు ఫేస్ క్యాప్చర్ చేయాలని 2%+ సెల్ ఫోన్ ద్వారా ఫేస్ క్యాప్చర్ కావడంలేదన్నారు. దీనివలన లబ్ధిదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఆగస్టు 4న రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు తమకు ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్లు సి డి పి ఓ ఆఫీస్ లోఅందజేస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులు సునీత, భాగ్యమ్మ, కె భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

శేషం వెంకటేశ్వర్లుకు సన్మానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో శేషం.వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ చేసిన వెంకటేశ్వర్లు ను హాస్పిటల్ సూపరింటెండెంట్ శేషారత్నం, మాజీ ఆర్ఎంఓ ఉషా సుందరి, డాక్టర్లు బాలాజీ, కిరణ్, హాస్పిటల్ ఏఓ శ్రీనివాసులు రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా సత్కరించి అభినందించారు.. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగ నిర్వహణలో వెంకటేశ్వర్లు చేసిన సేవలను కొనియాడుతూ ప్రసంగించారు.